నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
19 ఆగస్టు
2025


# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

### వరంగల్ బహిరంగ సభ
### కరపత్రం,పోస్టర్ ఆవిష్కరణ



**భీమదేవరపల్లి ఆగస్టు 18 (నినాదం న్యూస్) :** ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24 ఆగస్టున అంబేద్కర్ భవన్ వరంగల్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ... ఉమ్మడి హనుమకొండ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద. వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరు ఇంద్రసేన ఆధ్వర్యంలో కరపత్రం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఇంద్రసేన మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిర సిస్తూ ఆపరేషన్ కగారును నిలిపివేసి పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కాలుపుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి గ్రామ అధ్యక్షులు కోన భరత్ మాట్లాడుతూ 1/70 యాక్ట్ అమలు చేయాలన్నారు. మండల జేఏసీ నాయకులు ద్యగల సారయ్య మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ చట్టం పెస చట్టం గ్రామసభ తీర్మానాలు అమరుచాలని ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గొల్లూర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పోరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద దేశ ప్రజలందరిదని అన్నారు. ఆగస్టు 24వ తేదీన అంబేద్కర్ భవన్ హనుమకొండలో వరంగల్ ఆదివాసి హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని, కార్యక్రమంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళా దళిత సంఘాలు అందరు కూడా పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జే ఏ సి నాయకులు ద్యాగల సారయ్య. భారత రాష్ట్ర సమితి మాణిక్యపుర్ గ్రామ అధ్యక్షులు కోన భరత్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం బొల్లంపల్లి రాజు సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్. తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి జగన్, తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్,తెలంగాణ రైతాంగ సమితి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రైతాంగ సమితి మండల కన్వీనర్ గజ్జి శ్రీనివాస్, బంధుమిత్రుల సంఘం నాయకులు గజవెల్లి మురళి. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గడిపే బిక్షపతి. తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల అంజి. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు కోడికూటి చేరాలు. పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ వరంగల్ అనుమకొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పెట్టం కుమారస్వామి, మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలని శాంతి చర్చలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు,. తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు వనపర్తి రాజన్న మాట్లాడుతూ అడవి బిడ్డల్ని ఆదివాసుల్ని అకారణంగా చంపదని మారణ హెూమాన్ని తక్షణమే ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మేధావులు ప్రజాస్వామికవాదులు కార్మికులు కర్షకులు మహిళ దళిత సంఘాల నాయకులు సంఘాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కార్పొరేషన్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ నియామకం

### 70 మందితో కొలువుదిరిన జంబో నూతన కమిటీ





జవహర్ నగర్ ఆగస్టు 18 (నినాదం న్యూస్):జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్లో సోమవారంనూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు అందరూ గడిపై సునీల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భం గడిపే సునీల్ మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్ డివిజన్అభివృద్ధి కొరకు పాటుపడుతు ప్రజలను సమైక్య పరుస్తు, ప్రజా అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అందే విధంగా ఉన్నత అధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెల్లి అందరికీ సమన్యాయం కలిగెలా అందరికోసంఆహర్నిషలు కృషి చేస్తూ అందరికి అందుబాట్లో ఉండి నా వంతు సహకారం అందిస్తా నన్నారు అనంతరం కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు : జడల బాలక్రిష్ణ - ఉపాధ్యక్షులు గోపి రాజేష్- ఉపాధ్యక్షులు, గున్నీ నవీన్. ఈ రెల్లి రాజెందరి. సహాయ కార్యదర్శి: సంగసాక, ఆంజనేయులు కోషాధికారి - న్యాలపల్లి, మహిదరి. ప్రచార కార్యదర్శి: సాయిపోగు నిఖిల్ ప్రచార కన్వీనర్. బొట్ల అరుణ్. కార్యవర్గం, బోడగల్ల మహేష్.పెద్దింటి జోసఫ్, తదితరలు రాము, న్యాల పల్లి నరిందర్, గంధమాల యాదగిరి - మంద ఆనంద్, మాడుగుల నిజయ్, పెర్క కనకమ్మ బాల నరసింహ యాదగిరి తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం) :** సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి ఆరెల్లి మల్లయ్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ .జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి. డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేశిని కోటి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించాము సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ బీసీ బహుజన కులాలను అణచివేస్తున్న సందర్భంలో భూస్వాములు %ఽ% పెత్తందారులు పై సర్దార్ సర్వాయి పాపన్న తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరినీ ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆయన ఆశయ సాధనను స్ఫూర్తిని మనం తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వాయిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఇట్టి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్. మండల అధ్యక్షుడు పరశురాం .మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న గూడెపు సారంగపాణి. హమాలి సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. శ్రీపతి నరేష్. పొన్నగంటి సారంగపాణి. దేశిని రాధా సదానందం. నాయకులు పూదరి రేణుక శివ తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి. బొంగొని సదానందం . సట్ల చిరంజీవి. చిలుముల రామస్వామి. వోజ్జ శీను . రామచంద్రం సంపత్ . యూత్ నాయకులు సునీల్ ఖలీల్ శివకృష్ణ . మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

### నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల నాగర్ కర్నూల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాగులు వంకలు, నదులు రిజర్వాయర్లు చెరువులు కుంటలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని. రహదారులపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది ప్రజలు నిర్లక్ష్యంగా రోడ్డు దాటకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండరాదని మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న ప్రజలు వాటిని వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని వాటికి దూరంగా ఉండాలన్నారు. దుందుభి వాగు ఉధృతిని ప్రజలు గమనించాలని కేసరి సముద్రం అలుగు ప్రాంతంలో చెరువు ఉగ్రరూపంతో ప్రవహిస్తుండడంతో ప్రజలు రాకపోకలు మానుకోవాలన్నారు. అలుగు ఉధృతి తగ్గాక ప్రజలు తిరిగి రాకపోకలు కొనసాగించాలని కోరారు. అత్యవసరమైతే ప్రయాణాలు చేయాలి తప్ప అకారణంగా ప్రయాణాలు చేయకూడదని కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం
## శతాబ్దాల క్రితం నుంచే మొదలైంది : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** గ్రామ దేవతలను ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్ట సంప్రదాయం తెలంగాణ సొంతమని, బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం శతాబ్దాల క్రితం నుంచే మొదలైందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ లలితా పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలలో భాగంగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశామన్నారు. బోనాలు వైభవంగా జరుపుకునేల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు పండుగల ఘనంగా జరుపుకునేల కృషి చేస్తున్నారని తెలిపారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ఆదర్శ్ రెడ్డి, సత్యనారాయణ, కొండల్ రెడ్డి, మిరియాల ప్రీతమ్, సంపత్, రాకేష్ రెడ్డి, పవన్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్లో
# స్పాట్ అడ్మిషన్లు

**భీమదేవరపల్లి ఆగస్టు 18 (నినాదం న్యూస్):** హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుండి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయుటకు బుధవారం అనగా తేది 20/08/2025 రోజున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ బడుతాయని ప్రిన్సిపాల్ రెహ్మాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో సంప్రదించగలరని మనవి. 9నుండి ఇంటర్ వరకు చదివే విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కలదు.

## రుద్రాభిషేకం వేడుకల్లో పాల్గొన్న
## కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ వాస్తవ్యులు కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీనివాసులు గుప్తా మానస సరోవర యాత్ర సంపూర్ణంగా ముగించుకున్న సందర్భంగా తన నివాసంలో ఏర్పాటుచేసిన రుద్రాభిషేకం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ గుప్తా, ఆకుల ప్రసాద్, పుప్పాల నాగరాజు, బీరెల్లి వేణుగోపాల గుప్తా, ఆకుల ప్రభాకర్ గుప్తా, జగదీష్ గుప్తా, బీరెల్లి చంద్రశేఖర్, తోట బిక్షపతి, పేరెళ్ల శ్రీనివాస్, ఈపూరి మహేష్, ఉప్పలయ్య, మల్యాల లక్ష్మణ్, శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## నాగారం జ్యోతి రిహాబిటేషన్ సెంటర్లో వ్యక్తి మృతి

### కొట్టి చంపి పరారైన యాజమాన్యం



**కీసర, ఆగస్టు18, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, జ్యోతి రిహాబిటేషన్ సెంటర్ ఎస్వి నగర్ నాగారంలో దారుణం, రిహాబిటేషన్ సెంటర్లో ఒక వ్యక్తిని దారుణంగా కొట్టి చంపిన రిహాబిడేషన్ సెంటర్ యజమాన్యం వివరాల్లోకి వెళ్తే వినాయక్ నగర్ కి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గత సంవత్సరం తాగుడుకు బానిస అయ్యాడని, జ్యోతి రిహాబిటేషన్ సెంటర్లో జాయిన్ చేయడం జరిగింది. సంవత్సర కాలం పాటు కృష్ణకు రిహాబిటేషన్ సెంటర్ వారు చికిత్స చేస్తున్నారని ఇప్పుడిప్పుడే మారుతున్నారని కృష్ణ భార్య తెలిపింది, గత రెండు వారాల క్రితం భార్య కృష్ణను చూడడానికి రిహాబిటేషన్ సెంటర్ కు వచ్చినప్పుడు కృష్ణ బాగానే ఉన్నారని, తను మారతానని చెప్పడంతో ఇంకొక వారంలో వచ్చి ఇంటికి తీసుకెళ్తారని కృష్ణ భార్య తనతో చెప్పడం జరిగిందని అన్నారు. తీరా ఉదయం రిహాబిడేషన్ సెంటర్ నుండి భాను అనే వ్యక్తి యజమాని తన తండ్రి చనిపోయారని కృష్ణ కూతురుకి ఫోన్లో తెలపగానే హుటా హుటిన రిహాబిటేషన్ సెంటర్ కి రాగానే తన భర్త కృష్ణని భాను అనే వ్యక్తి అతి దారుణంగా కొట్టి చంపారని, నా భర్త ఈ విధంగా అయినా మద్యం తాగకుండా మానేస్తాడని, ఈ సెంటర్లో చేర్పిస్తే అతనికి చంపేశారు అంటూ బోరున ఏడుస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాకుండా రిహాబిటేషన్స్ సెంటర్లో ఉన్న పేషంట్లను కనుక్కోగా ఈ రిహాబిటేషన్ సెంటర్లో రోజు వారిని చిత్రహింసలకు గురి చేస్తూ కచ్చితంగా కొడతారని, ఇంకా మిగతా వారిని కూడా కొట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం భాను అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టుగా తెలిసిందని, ఘటన స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతి దేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు..

## రెండు నియోజకవర్గాల అభివృద్ధిపై
## విస్తృత ప్రచారం నిర్వహించాలి

### మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి



**కోదాడ,ఆగస్టు 18(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధిపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో రెండు నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు.. రెండు నియోజకవర్గాలలో దవఖానాలు రోడ్లు ఆయకట్టు సాగు మీరు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ రీల్స్ వాట్సాప్ లలో పోస్టులు పొందుపరిచి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా కృషి చేయాలన్నారు.. నిబద్ధతగా పనిచేసే సోషల్ వారియర్లకు సంపూర్ణ గౌరవం గుర్తింపు తో పాటు సహాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు.. సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శ్రీధర్ రామస్వామి బాధ్యత వహిస్తారని పేర్కొన్నారు. తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు వాట్సాప్ గ్రూపులు చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు.. అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలని వాస్తవ పోస్టులను పొందుపరచాలని సూచించారు.. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం 600 పోలింగ్ బూతులకు సోషల్ మీడియా వారియర్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15న తిరిగి సమావేశం నిర్వహిస్తామని బాధ్యతగా పనిచేసే వారిర్లకు గుర్తింపు కార్డులు ప్రశంస పత్రాలు అందజేస్తామన్నారు.. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు సోషల్ వారియర్లు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని
## ఎమ్మార్వో ఇరిగేషన్ డిఈలకు వినతి పత్రం



**మిర్యాలగూడ ఆగస్టు 18( నినాదం) :** మిర్యాలగూడ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని వాటిని ఎంత వెంటనే అరికట్టాలని మిర్యాలగూడ తాసిల్దార్, ఇరిగేషన్ డీఈ లకు సమాచార హక్కుల సాధన సమితి చిలుముల కొండల్ సోమవారం వినతిపత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లగడ్డ 3వ వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 60,61, లోని 3.14 గుంటలు (మల్లె తోట) ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు.లేఔట్ 05 మరియు 07 లోని(వాటర్ ట్యాంక్, పార్క్ ఏరియా) ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు భూభాకాసురులు సుమారు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి అమాయకపు ప్రజలకు తక్కువ డబ్బులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.ఇట్టి సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గతంలో అధికారులకు ఫిర్యాదులు చేయగా నామమాత్రపు సర్వేలు చేసి అక్రమ కట్టడాలను కూల్చివేసి హద్దులు ఏర్పాటు చేసిన మరల యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వం వారు పెట్టిన బోర్డును సైతం తొలగించి కబ్జాదారులు మితిమీరి పోతున్నారు అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని వున్న సర్వే నెంబర్ 519 చిన్న చెరువు పక్కన భూమిని మరియు 118 లోని నిర్మాణాల వల్ల పందిళ్ళపల్లి చెరువు కు సంబంధించిన తూము కాలువను సైతం ఆక్రమించి వెంచర్ యొక్క ప్రహరీలు నిర్మించి విక్రయాలు చేపడుతున్నారని పేరు. ఇట్టి భూ బకాసురుల నుండి అమాయక ప్రజలను కాపాడాలని ఆయన అన్నారు .

## ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్
## వాడడం మేలు : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, ఆగస్టు 18 (నినాదం న్యూస్) :** మహిళలు, యువతులు ఏ ఇన్వేషన్స్ వారు అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను నెలసరి సమయంలో వాడటం మేలని ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ అన్నారు. సత్తుపల్లిలోని చెర్రీస్ రెస్టారెంట్లో ఏ ఇన్నోవేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన వెల్లో విష్ బయో డిగ్రేడబుల్, ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వినితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న శానిటరీ ప్యాడ్స్ కు బదులు ఏ ఇన్వేషన్స్ అందిస్తున్న ఆర్గానిక్ ఫ్యాట్స్ ను వాడటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా, సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం రాజేశ్వరరావు, సిడిపిఓ మెహరున్నీసాబేగం, తోట సుజలా రాణి, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కొనకళ్ల సుధారాణి, గాదె నరసింహారెడ్డి, వలపర్ల రవి, ఇనపనూరి రాధాకృష్ణ, కామెర్ల క్రాంతి, జొన్నలగడ్డ రాజు, జంగా సత్యనారాయణ, గట్టె వాసు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, కమల్ పాషా పాల్గొన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న

### నీలం మధు ముదిరాజ్

### గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాని చాటిన ధీరుడు సర్దార్ పాపన్న



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 18 (నినాదం) :** పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు.జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**మహేశ్వరం ఆగస్టు 18 (నినాదం న్యూస్):** అచ్చంపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శనివారం చారగొండ మండల కేంద్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తరువాత ఆయన శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆశీర్వచనాలు అందించారు. తరువాత మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి BRS పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకర్తల ఏకీకరణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆయన నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానికంగా ఆయన పర్యటన ఉత్సాహాన్ని నింపిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.

## రసాభాసగా వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

### కార్యదర్శి నిర్లక్ష్యంపై మండిపడ్డ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు



**చేవెళ్ళ, ఆగస్టు 18 (నినాదం):** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీలో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశం రసబసగా సాగింది. డైరెక్టర్ల ప్రశ్నలకు కార్యదర్శి మహేందర్ తడబడుతూ.. సమాధానాలు ఇచ్చారు. ఆఫీస్ మెయింటెనెన్స్ లో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని డైరెక్టర్లు ప్రశ్నించారు. మార్కెట్‌లో శానిటేషన్ పనులు సరిగా జరగడం లేదని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో ఒక్క లైట్ కూడా వెలగడం లేదని సభ్యులు విమర్శించారు. మార్కెట్ ప్రాంగణం పిచ్చి మొక్కలతో నిండిపోతున్నా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనకు కూడా సమాచారం ఇవ్వలేదని డైరెక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒక్కసారి జరిగే సమావేశానికే మాత్రమే మమ్మల్ని పిలుస్తున్నారని డైరెక్టర్లు అన్నారు. కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల మార్కెట్ అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపించారు. కార్యదర్శి నిర్లక్ష్యం కొనసాగకూడదని చైర్మన్, వైస్ చైర్మన్ హెచ్చరించారు. ఇకముందు పొరపాట్లు జరగకుండా చూస్తామని చైర్మన్ పెంటయ్య గౌడ్ స్పష్టం చేశారు. డైరెక్టర్లందరికీ సమాచారం అందేలా చర్యలు తీసుకుంటామని వైస్ చైర్మన్ రాములు అన్నారు. సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ఏడిఏ సురేష్ బాబు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది హాజరయ్యారు.

## స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ ఔట్ లెట్ సమస్యపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి నగర్ కాలనీ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామన్నారు. ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన కాలనీలో మురుగు సమస్య తీవ్రమైనదన్నారు. ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలన్నారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులోకి తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాల నిర్వహకులు

## జాగ్రత్తలు పాటించాలి

### సిఐ భూపాల్ శ్రీధర్ సూచనలు

**చేవెళ్ల ఆగస్టు 18( నినాదం):** గణేష్ మండపాల యువకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ భూపాల్ శ్రీధర్ సూచించారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లతో చేవెళ్ల పోలీసులు కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి మొదలుకొని నిమజ్జనం



వరకు ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ గణేష్ ఐడల్ గణేష్ పండల్, గణేష్ పండల్ల వద్ద సమయానుసారం మైకుల వాడకం, ప్రతి గణేష్ పండల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సరైన విద్యుత్తు కనెక్షన్ వాడకం, గణేష్ ఐడల్, లడ్డు, గణేష్ ఐడల్ గురించి పోలీసులు ఇంటిమేట్ చేయడం వలన, తగు బందోబస్తు ఏర్పాటు, డీజే ల వాడకం పైన నిషేధం, గణేష్ పండల వద్దకు మద్యం సేవించి రావడం అక్కడ పట్టాలు ఆడడం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్‌లైన్ లీకేజీని అరికట్టండి

**అల్వాల్, ఆగస్టు 18 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం పరిధిలోని తాగునీటి పైప్‌లైన్‌లలో గత కొన్ని రోజులుగా లీకేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. పైప్ వాల్వ్ వద్ద బీటలు ఏర్పడడంతో నిరంతరంగా నీరు వృథా అవుతుండటమే కాకుండా రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో ప్రజలు రాకపోకల్లో తీవ్రఅంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. తాగునీటి వృథా కారణంగా భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం లీకవుతున్న నీటిని చూసి మనసు బాధపడుతోంది. పక్కనే బోర్లలో నీరు ఎండిపోతున్నా, ఇక్కడ మాత్రం తాగునీరు వృథా అవుతోంది. ఈ సమస్యను స్థానికులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి) అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే రెండు రోజుల తర్వాత అధికారులు చేసిన పనిని చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. పైప్ లీకేజీకి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన చోట, అధికారులు చేసిన పని మాత్రం తాత్కాలిక 'జుగాడ్'గా మారింది. లీకేజీ ప్రాంతంలో వాల్వ్‌ను పూర్తిగా మార్చి కొత్త ఫిట్టింగ్ వేయాల్సిన అవసరం ఉన్నా, అధికారులు మాత్రం వాల్ కు ఎంసిల్ (రబ్బర్ ప్యాచ్) వేసి, పై నుంచి ఒక భారీ బండరాయి పెట్టేసి సమస్యను తప్పించుకున్నట్టు చేశారు.ఇది చూసిన స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ,ఇది సమస్య పరిష్కారం కాదు, కేవలం తాత్కాలిక ముసుగు మాత్రమే రెండు రోజులు నీటి సరఫరా ఆపి చివరికి ఇంతేనా చేసిన పని? ఇలాంటివి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. మళ్లీ వాల్వ్ పగిలిపోతే మొత్తం కాలనీ నీటి సరఫరా నిలిచిపోతుంది" అని అన్నారు.ప్రజలు అధికారులను ఉద్దేశించి ఇకపై తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపించాలి. పగిలిన వాల్వ్‌ను పూర్తిగా మార్చి, కొత్త పైప్ ఫిట్టింగ్ చేయాలి. నీటి వనరుల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. భవిష్యత్తుపై ఆందోళన లీకేజీ కారణంగా నిరంతరం నీరు వృథా అవుతుండటమే కాక, నిల్వ నీటి వల్ల దోమల పెరుగుదల, వ్యాధుల వ్యాప్తి ముప్పు కూడా పెరుగుతుందని అన్నారు..ఈ సమస్య పరిష్కారం కానట్లయితే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తప్పవు అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ విషయంపై మరోసారి స్పందించి మచ్చ బొల్లారం తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించాలి కాలనీవాసులు కోరుతున్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం

- ఆయన జీవిత చరిత్రను అందరూ తెలుసుకోవాలి
- పార్టీలకతీతంగా జయంతి ఉత్సవాలు

**చేవెళ్ల ఆగస్టు 18(నినాదం):** పీడిత ప్రజల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు,బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని ఆయన నా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ పరువాయి పాపన్న జీవితం నేటి యువతరానికి ఆదర్శం, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారిశైలజఆగిరెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి గారు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత రెడ్డి , యువ నాయకులు డాక్టర్ వైభవ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వా లింగం, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



రామస్వామి, కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రాము గౌడ్, అంజన్ గౌడ్, రాజు గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్, జయశంకర్ గౌడ్, తలారం కుమార్ గౌడ్, రామా గౌడ్, వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘనీ,దండు సత్యం,శ్రీనివాస్ గౌడ్, ఊరడి రాం ప్రసాద్,మాణిక్య రెడ్డి,చాకలి కృష్ణ,బ్యాగరి సుదర్శన్,జై సింహారెడ్డి, మాణిక్ రెడ్డి, కృష్ణ, స్వామి గౌడ్, డాక్టర్ విజయ్ గౌడ్, మాణిక్యం, పెంటయ్య గౌడ్,ముకుదాం గౌడ్,పడాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి






- జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను,మెజారిటీ గ్రామాలను కైవసం చేసుకోవాలి
- తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష
- అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకొని గులాబీ జెండా ఎగురవేయాలని అచ్చంపేట నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గం చారగొండ మండల కేంద్రంలోని KRK గార్డెన్స్ ,వంగూర్ మండలం రాయల్ ఫంక్షన్ హాల్ లో మండల BRS పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అచ్చంపేట BRS పార్టీ సమన్వయకర్త నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్,సీనియర్ నాయకులు పోకల మనోహర్ ,వెల్దండ PACS ఛైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గ BRS పార్టీ సమన్వయకర్తగా చారగొండ మండలంలో ప్రతి కార్యకర్తకు అందుబా టులో ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో చారగొండ,వంగూర్ మండలాల్లో,గ్రామాల పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుస్తానని వారికి ఉన్న ,సమస్యలు నా దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయండి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చారగొండ ,వంగూర్ మండలాల్లోని ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరేద్దాం పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు,పార్టీ మాత్రం శాశ్వతంగా ఉంటుందన్నారు. పార్టీని కాపాడే శక్తి ఒక్క కార్యకర్తలకు మాత్రమే వుంటుందని తెలంగాణ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ BRSపార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇచ్చారన్నారు. అందరూ సమన్వయంతో వుండండి,ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం నిబద్ధతతో పని చేయండి,పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. వంగూర్ మండలం ముఖ్యమంత్రి స్వంత మండలం కాబట్టి BRS పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురిచేసే అవకాశం ఉంటుంది. కార్యకర్తలు ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలన్నారు. వంగూర్ మండలంలో అందరం సమిష్టిగా పని చేసి జడ్పిటిసి,ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుందామని పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల వారీగా పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తామని కార్యకర్తలకు బరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తుందని,అధికారంలోకి రావడం కోసం అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. BRSపార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ నే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణకు కేసీఆర్ పాలననే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో చారగొండ,వంగూర్ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించాలి

- మండపాల అనుమతి కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి
- భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గణేష్ మండపాల అనుమతి కోసం ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని వెల్లడించారు. ఈ సమాచారం ఆధారంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని తెలిపారు. పోలీసు శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌పి రోహిత్ రాజు విజ్ఞప్తి చేశారు.

**గణేష్ ఉత్సవ కమిటీలు పాటించాల్సిన నిబంధనలు**

- గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.
- ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
- నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
- గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్‌నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమానిసహా సంబంధిత శాఖల వారి అనుమతులు తీసుకోవాలి.
- మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.
- సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
- మండపాల్లో, తదుపరి శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లో డీజేలను ఏర్పాటు చేయరాదు.
- మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
- భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతోపాటు వాలంటీర్లను నియమించుకోవాలి.
- అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక, నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.
- గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేధం.
- మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.
- అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్‌ను సంప్రదించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు సూచించారు.

### కార్పొరేషన్ పరిధిలో

## యువతి అదృశ్యం

### పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి

**జవహర్ నగర్ ఆగస్టు 18 (నినాదం):** యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో మోర భాగ్యలక్ష్మి దంపతులు తమ నలుగురు కుమార్తెలు ఒక కుమారుడుతో కలిసి అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈనెల 17వ తేదీన తమ మూడవ కుమార్తె అంజలి (18)



సాయంత్రం వరకు ఇంట్లోనే ఉంది. అదే రోజు అంజలి తన అక్క భవానికి గంధములలో నివాసం ఉంటున్న అక్క దగ్గరికి వస్తానని ఫోన్ ద్వారా తెలియజేసింది. అయితే మరుసటి రోజు ఉదయం అంజలి అక్కడికి వెళ్లలేదని తల్లికి తెలియగా అంజలి ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గుర్తుతెలియని వ్యక్తి మొబైల్ నెంబర్ నుండి తన కుమార్తెను ఇబ్బంది పెడుతున్నాడని కూడా ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విద్య నిర్వహించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల ఆగస్టు 18(నినాదం):** అంగన్వాడి కేంద్రాలలో ఫ్రీ ప్రైమరీ విద్యను నిర్వహించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగే ధర్నాకు చేవెళ్ల అంగన్వాడి ప్రాజెక్ట్ టీచర్లు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ను రక్షించాలని పేద ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు ఫ్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి, ఫ్రీ ప్రైమరీ స్కూళ్లలో విద్యాబోధన బాధ్యతను అంగన్వాడి టీచర్లకు అప్పగించాలి విద్యా వాలంటీర్లకు కేటాయించిన వేతనం అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు ఇవ్వాలి, ఆరు సంవత్సరాలపు పిల్లలు ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ చేసుకోకుండా నిబంధన అమలు చేయాలి, ఐసిడిఎస్ కు సంబంధంలేని బి ఎల్ ఓ డ్యూటీ, ఇతర పనులు అంగన్వాడి టీచర్లతో చేయించరాదు, ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి తదితరు అంగనవా టీచర్ల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు ఉమారాణి,స్వప్న, ప్రవీణ, సుజాత సెక్టార్ లీడర్స్, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 19 ఆగస్టు 2025




## జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు



**హుజూర్ నగర్/పాలకవీడు ఆగస్టు18(నినాదం):** పాలక వీడు మండల కేంద్రంలోని జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, కలెక్టర్ లను కోరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బిల్ మంజూరు చేయాలంటే డబ్బులు ఇవ్వాలని డబ్బులు డిమాండ్ చేశాడని సోషల్ మీడియాలో ఆడియో రికార్డింగ్ వైరల్ కావడం ఈ విషయం తన దృష్టికి రాగానే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన మీడియా కు తెలిపారు.

## ఘనంగా శ్రీ వాసవీ మాత స్వర్ణ రథం ప్రారంభ వేడుకలు



**చింతపల్లి,ఆగస్టు 18( నినాదం) :** దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వర్ణరథం ప్రారంభోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హర్యానా తాజా మాజీ గవర్నర్ దత్తాత్రేయ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లు పాల్గొని శ్రీ వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం మాడ వీధుల చుట్టూ తిరిగేందుకు ఏర్పాటు చేసిన స్వర్ణరథం అద్భుత శిలా కళా నైపుణ్యంతో అద్భుతంగా ఉందని వారు ప్రశంసించారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 18 (నినాదం):** మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలో వివిధ గ్రామాల కు చెందిన నిరుపేద ప్రజలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి సోమవారం పంపిణి చేశారు. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ శాసనసభ నియోజకవర్గాల లో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద ప్రజలకు సుమారు 25మంది లబ్ధిదారులకు రూ.7,70,000ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూనిరుపేద ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న పేదలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలోచింతపల్లి మాజీ సర్పంచ్ బాణావత్ లలిత, మాలె సత్యంరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన బాటలోని తెలంగాణ ప్రభుత్వం

### -మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ ఆగష్టు 18 (నినాదం):** హుజూర్నగర్ డివిజన్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారూ ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రాసిన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బి ఆర్ అంబేద్కర్ విగ్రహం నాతో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.విద్యుత్ శాఖ ద్వారా 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంట్, గృహ అవసరాలకి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించేందుకు టి జి ట్రాన్స్ కో, జెన్ కో, విద్యుత్ శాఖ డిస్కమ్ ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



**చింతపల్లి,ఆగస్టు 18( నినాదం)** యువత స్వశక్తితో ఎదగడానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోనిదేన్యా తండా కు చెందిన ఆంగోత్ శివ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీరామ స్టీల్ సిమెంటు షాపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని శివ ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, కొండల్ యాదవ్, మాజీ కోఆప్షన్ల జహంగీర్, రియాజ్, మార్కెట్ డైరెక్టర్ ముషావర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, మెండె వెంకటయ్య, శ్రీశైలం, గార్లపాటి వెంకటయ్య, పెద్దిరెడ్డి చిన్నకోటిరెడ్డి, దేన్య తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రామావత్ శ్రీను పాల్గొన్నారు.

## మానుకోట జిల్లాకు తలమానికమైన బీఎన్ గుప్తా తులరాం



**మహబూబాబాద్ ఆగస్ట్ 18(నినాదం) :** గత 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యంకు గురి అయ్యాయని, కమిషన్లు వచ్చే పనుల పై పెట్టిన శ్రద్ధ , రైతాంగం పై పెట్టలేదని ఎంఎల్ఏ విమర్శించారు.జిల్లాలోని బయ్యారం బిఎన్ గుప్తా తులరాం ప్రాజెక్టును ఎమ్మెల్యే మురళీ నాయక్ సందర్శించారు.బిఆర్ఎస్ పాలనలో తులరాం ప్రాజెక్టు అభివృద్ధిని మరిచారన్నారు.ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తే మానుకోట , ఇల్లందు నియోజకవర్గాల ప్రజలకు త్రాగు నీటి సమస్యలు వుండవన్నారు.రేవంత్ పాలన లో రైతాంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.బి ఎన్ తులరాం గుప్తా ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా , మండల , పట్టణ , యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**నర్సంపేట, ఆగష్టు 18(నినాదం):** స్థానిక సమస్యలపై సర్వేలు చేసి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో సీపీఎం జిల్లా స్థాయి రూరల్ ప్రాంత వర్క్ షాప్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన నాగయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు.మంచినీరు సరిగా రాక ,రోడ్డు సరిగా లేక , డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వీధిలైట్ల సమస్యలతో కుక్కల బెడద , కోతుల సమస్యలతో ఇలాంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్ ఆగష్టు 18 (నినాదం):** హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో 7.99 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హుజూర్ నగర్ నీటిపారుదల శాఖ సమీకృత డివిజన్ కార్యాలయ -3 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ లో సంస్కరణలు తెచ్చామని, ఇందులో భాగంగా గతంలో ఎప్పుడూ లేనివిధంగా 1100 మంది ఏ ఈ లను, 1800 మంది లష్కర్లను నియమించడం జరిగిందనితెలిపారు. ఇలా ఇరిగేషన్ శాఖలో నమూనా మార్పులు తెచ్చి రైతులకి మెరుగైన సేవలు చేయటం జరుగుతున్నదని తెలిపారు.నీటిపారుదల డివిజన్ పునర్వ్యవస్థీకరణ సమయంలో నీటిపారుదల డివిజన్ నం. 3 పరిధిలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజన్ నం. 2, 3 %d% 4 సబ్ డివిజన్ ల కార్యాలయాలు కలిపి హుజూర్ నగర్ ప్రధాన కార్యాలయంగా ఏర్పడ్డాయని, పైన పేర్కొన్న సబ్ డివిజన్ ల కార్యాలయంతో పాటు, డివిజన్ కార్యాలయం జనవరి-2021 నుండి అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ భవనాల్లో పనిచేస్తున్నాయని తెలిపారు. నీటిపారుదల సర్కిల్, కోదాడ నియోజక వర్గ పరిధిలోని 2,29,961 ఎకరాలు , హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 1,50,181 ఎకరాల ఆయకట్టుతో కూడిన నాగార్జున సాగర్ గ్రావిటీ కాలువలు మరియు ఎత్తి పోతల ( పథకాల నీటిపారుదల సౌకర్యాలను ఈ కార్యాలయం చూసుకుంటుందని, అలాగే కోదాడ సర్కిల్ పరిధిలోని 258 %వీ×% ట్యాంకులలో 149 %వీ×% ట్యాంకులను కూడా చూసుకుంటుందని తెలిపారు.7.99 కోట్లతో డివిజన్ కార్యాలయ్యాన్ని %+%o2 పద్దతిలో, 21900 చదరపు అడుగులలో నిర్మించటం జరుగుతుందని 6 నెలలో నిర్మాణం పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించటం జరుగుతుందని అన్నారు.పాలకీడు మండలం గుండెబోయిన గూడెంలో కృష్ణ నదిపై జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గుండెబోయిన గూడెం, జాన్ పహాడ్, అలింగాపురం, బొత్తలపాలెం, కోమటికుంట, గుండ్లపహాడ్, మీగడం పాడు తండా, చెరువు తండా, రాఘవాపురం, యల్లాపురం, సజ్జాపురం, పాలకీడు నాగిరెడ్డిగూడెం పరిధిలో, 10,000 ఎకరాలకి సాగు నీరు అందించటం జరిగితుందని అన్నారు.పాలకీడు మండలంలో బెట్టె తండా గ్రామం వద్ద బెట్టేతండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 33.83 కోట్లతో బెట్టే తండా, పాడే తండా, సజ్జాపురం గ్రామాల పరిధిలోని 2041ఎకరాలకి సాగు నీరు అందిస్తామని అలాగే 10.23 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని అన్నారు.చింతలపాలెం మండలం నక్కగూడెం వద్ద నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించటం ద్వారా 37.70 కోట్లతో కిష్టాపురం, చింత్రియాల, నక్కగూడెం పరిధిలో 3200 ఎకరాలకి అందిస్తామని అన్నారు.చింతలపాలెం మండలం బుగ్గ మాధారం వద్ద పులిచింతల ప్రాజెక్టు లో విద్యుత్ తయారు చేసి వృధాగా సముద్రంలో కలిసే నీరు ద్వారా చింతలపాలెం మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, హుజూర్ నగర్ మండలాల పరిధిలోని గ్రామాలలో 14,100 ఎకరాలకి సాగు నీరు అందించేందుకు 394.10 కోట్లతో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ని నిర్మిస్తున్నామని అన్నారు.అతి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లు నిర్మించి ఎక్కువ ఆయకట్టుకి సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు పూర్తి అవుతాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎస్ ఈ నాగభూషణ్ రావు,ఈఈ రామ కిషోర్, సత్యనారాయణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి,ఏ ఈ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలి



**నల్లగొండ ప్రతినిధి ఆగష్టు 18 (నినాదం):** జిల్లాలో సాధారణ యూరియా తో పాటు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు రైతులకు అగ్రికల్చర్టెంటిస్టులు, ఆఫీసర్లు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని, పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని చెప్పారు. మార్కెట్లో రిటైల్ డీలర్లు , సహకార సంఘాల వద్ద ఈ యూరియా అందుబాటులో ఉందని,లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుందని, పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నట్లు తెలిపారు. పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారునానో యూరియా చిన్న డబ్బాల్లో ఉంటుంది కాబట్టి ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు. వివిధ కంపెనీకి చెందిన నానో యూరియా మార్కెట్‌లో రిటైల్ డీలర్లు మరియు సహకార సంఘాల వద్ద అందుబాటులో ఉంది. యూరియా బస్తా రేటు రూ.270 కాగా, అర లీటర్ నానో యూరియా రూ.225కు లభిస్తుంది. ఇది ఎకరం పంటకు సరిపోతుంది. ఐదేండ్ల కింద 94 రకాల పంటలపై 11 వేల ఫీల్డ్ ట్రయల్స్ ద్వారా నానో యూరియాను వరీక్షించారు. దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్వర్సిటీ, ఐకార్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్టడీల్లోనూ ఇవే ఫలితాలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది.నానో యూరి యా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25- నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యి. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి ఎలా స్ప్రే చేయాలో ప్రాక్టిక ల్‌గా చూపిస్తున్నారు. ఆయా కార్యక్రమాల ఫలితం గా రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు.

**కాలుష్యాన్ని తగ్గించి.. దిగుబడిని పెంచుతుంది**

45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పేర్కొంటున్నారు. నానో యూరియా వాడకంతో వరి, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయి.ఇప్పటివరకు జిల్లాలో రైతులు 24000 లీటర్ల నానో యూరియా కొనుగోలు చేసి వాడినారు, ఇంకా నలభై వేల లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉంది.

## రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు.. తొలగించిన అధికారులు



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 18 (నినాదం) :** గోపాల్ పేట మండల కేంద్రం నుండి బుద్దారం గ్రా మానికి వెళ్లే ప్రధాన రోడ్డులో ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు సోమవారం ఉద యం రెండు చెట్లు విరిగిపడి బీటీ రోడ్డుపై అడ్డంగా పడ్డాయి. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్, తాహసిల్దార్ పాండు నాయక్ ల ఆధ్వర్యంలో చెట్లు విరిగిపడ్డ స్థలానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించిన అధికారులు వెంటనే జెసిబి సహాయంతో రోడ్డుపై పడ్డ చెట్లను తొలగించి రోడ్డును క్లియర్ చేశారు. రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారులను అభినందిస్తున్నారు.

## ఆర్థిక నేరం, మోసం కేసులో గోనూరు రమేష్ అరెస్ట్

### -ఆర్థిక మోసం, నేరాలకు పాల్పడితే ఎలాంటి వారైనా చర్యలు తప్పవు

### -వనపర్తి సీఐ కృష్ణయ్య వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 18 (నినాదం) :** బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణం పొంది ఆర్థిక నేరానికి పాల్పడిన కేసులో నిందితులకు లబ్ది చేకూర్చాలని చేసిన కుట్రలో భాగస్వామ్యం ఉండటంతో ఓ వ్యక్తిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు.వనపర్తి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రాకేష్ కేసులో కుట్ర పూరితంగా వ్యవహరించినందుకు నిందితుడైన వనపర్తి పట్టణానికి చెందిన గోనూర్ రమేష్ ను సోమవారం వనపర్తి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి బ్యాంకులను మోసం చేయడానికి బ్యాంక్ నుండి పొందిన రుణంతో వేరే ఆస్తులు కొని రాకేష్ కు సహకరించడం కోసం గోనూర్ రమేష్ ఏజిపిఏ చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు. రాకేష్ చేసిన ఆర్థిక నేరంలో గోనూరు రమేష్ కుట్రలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలినందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశామని అన్నారు. ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేటు సంస్థలను, వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా కుట్రచేసి మోసం చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

## సతీష్ యాదవ్‌ను గౌడ సంఘం నాయకులు సన్మానం



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 18 (నినాదం):** పాండిచ్చేరిలో ఇటీవల సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను గౌడ సంఘం నాయకులు, ప్రముఖులు సోమవారం ఘనంగా సన్మానించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి గౌడ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు సతీష్ యాదవ్ సర్దార్ పాపన్న గౌడ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, బహుజన నాయకుడు గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, ఉగ్గం తిరుమల్, మధు గౌడ్, ఉపాధ్యాయులు వరప్రసాద్ గౌడ్, ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, కాంగ్రెస్ యువ నాయకులు జంగిడి రవి, రాహుల్, గౌడ సంఘ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



**మల్హర్ ఆగష్టు 18(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం కొయ్యూరులో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందు కెళ్లాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవి భూమయ్య, బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి కలియుముద్దీన్,అన్నారు. మండల కేంద్రంలో కొయ్యూరు లో సర్దార్ పాపన్న గౌడ్ 375వ జయంతి ని పురస్కరించుకొని కొయ్యూరు లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం నిజం పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూస్వాముల తో కొట్లాడి న గొప్ప పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బడుగుల ఆశాజ్యోతి ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచు కోవలాని అన్నారు. గడ్డం ముత్తయ్య, రాజీవ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని డీజేలపై పోలీసుల ఉక్కుపాదం

**డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తాం**

**అన్ని రాజకీయ పార్టీలు, యువకులు పోలీసులకు సహకరించాలి**

**ఉన్నత అధికారుల ఆదేశాలు కఠినంగా అమలు చేస్తాం**

**గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్**



**హుజూర్ నగర్ ఆగష్టు 18 ( నినాదం ):** మండలంలో అనుమతులు లేకుండా డీజే లు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీజే లు నిర్వహణలో ఉన్నతాధికారులు కఠినమైన ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. ఆదివారం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో మండలంలోని సర్వారం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న విషయంపై 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే సర్వారం గ్రామానికి చేరుకొని డీజే నిర్వాహకులు షేక్ మౌలాలి పై కేసు నమోదు చేసి డీజే కు ఉపయోగించిన ట్రాక్టర్ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు, యువకులు స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమతులు లేకుండా డీజే లు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామాలకు చెందిన వ్యక్తులు ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు డీజే లను రద్దు చేశారని, అయినా కొంతమంది నిర్లక్ష్యంతో అవగాహన రాహిత్యంతో చిన్న చిన్న పండుగలకు, వేడుకలకు డీజే లను వినియోగిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత వేడుకలకు, దేవాలయాలకు సంబంధించిన వేడుకలకు ఎటువంటి అనుమతులు లేకుండా డీజే లు పెట్టవద్దని ఆయన సూచించారు. డీజే ల విషయంలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు రాజీ పడే ప్రసక్తి లేదని ఎట్టి పరిస్థితుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీజే ల విషయంలో ప్రభుత్వం, ఉన్నత అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నట్లు ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పార్టీల నాయకులు, యువజన సంఘాలు, దేవాలయ కమిటీలు, చైర్మన్లు పరిస్థితిని అర్థం చేసుకొని అనుమతులు లేకుండా డీజే లు పెట్టేందుకు అవకాశం కల్పించవద్దని ఆయన కోరారు. మండలంలోని సర్వారం గ్రామంలో రాత్రి అనుమతులు లేకుండా డీజే పెట్టడంతో నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన విషయాన్ని మండలంలోని అందరూ గుర్తించాలని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరు అనుమతులు లేకుండా డీజే పెట్టవద్దని ఆయన కోరారు. డీజే నిర్వహించే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా, దానికి ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేస్తామని, ఎవరు కూడా డీజే వినియోగించేందుకు వాహనాలు పెట్టవద్దని ఆయన వివరించారు. రాబోయే వినాయక చవితి పండుగను కూడా డీజే లు వినియోగించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ జరుపుకొని భగవంతుడి ఆశీస్సులు పొందాలని ఎస్సై చలిగంటి నరేష్ కోరారు.